# విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

**పత్రిక ప్రకటన**  తేదీ. 17.02.2017

ఈ రోజు అనగా ది. 17.02.2017న సాయంత్రం విజయవాడ సిటీలోని వివిధ కళాశాలలు అనగా K.B.N. కాలేజీ, ఆంధ్ర లొయోల కాలేజీ, S.R.R. కాలేజీ, నలంద కాలేజీ మరియు ఇతర కళాశాలల దగ్గర ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ వారి అధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు వాహనాలు నడుపుతున్న విద్యార్ధుల పై తనికీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారు మరియు ట్రీపుల్ రైడింగ్ చేస్తున్న 32 విధ్యార్ధులను పట్టుకున్నారు. అనంతరం విద్యార్ధుల తల్లిదండ్రులను పిలిపించి K.S.VYAS కాంప్లెక్స్ నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భముగా శ్రీ కాంతి రానా టాటా, I.P.S., డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్, మాట్లాడుతూ విజయవాడ సిటీలో సగటున రోజుకి రోడ్డు ప్రమాదాలలో ఒకరు చనిపోతున్నారని, వీరిలో టూ వీలర్ రైడర్స్ ఎక్కువగా చనిపోతున్నారని తెలిపినారు. సెక్షన్ 181 మోటార్ వాహనాల చట్టం 1988, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 500 రూపాయల జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష విధంచడం జరుగుతుందని, మైనర్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికీ వాహనం ఇస్తే సెక్షన్ 180 క్రింద వాహనం యజమానికి 1000 రూపాయల జరిమానా లేదా మూడు నెలల జైలు శిక్ష విధంచడం జరుగుతుందని చెప్పారు. తమ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరం మరియు ప్రమాదం అని తల్లిదండ్రులకు సూచించారు.

ప్రతి వాహనదారుడు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సురెన్సు కలిగి ఉండి, హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రీపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చెయ్యరాదని, విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

విజయవాడ సిటీలో ప్రతి రోజు వాహన తనిఖీలు నిర్వహించబడతాయని తలిపారు. వాహన తనిఖీ సమయంలో, పోలీసులు వాహనాలు ఆపినప్పుడు, వాహనాలు ఆపకుండా, ఓవర్ స్పీడుతో డ్రైవ్ చేసి, అక్కడినుండి తపించుకొనే ప్రయత్నంలో ప్రమాదాలకి గురువుతారని, వారి ప్రాణాలకే కాకుండా ప్రక్కవారి ప్రాణాలకి కూడా హాని జరుగుతుందని, ప్రజలు పొలిసు వారికి వాహన తనిఖీ సమయంలో సహకరించాలని కోరారు.

****